# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ)

కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ- 520002.

**ప్రచురణార్థము**

**తేదీ: 22.11.2024**

## గ్రీవెన్స్ డేలో వచ్చిన సమస్యలపై అప్రమత్తంగా ఉండండి

*** అధికారులకు ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ శ్రీ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ ఆదేశం**

రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీలు గ్రీవెన్స్ డే ద్వారా తమ సమస్యలు చక్కగా చెప్పుకుంటున్నారు. గ్రీవెన్స్‌కు వచ్చిన సమస్యలను అధికారులు ఆరోజే పరిష్కరించాలని ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ శ్రీ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ వారు అధికారులను ఆదేశించారు. శుక్రవారం తుళ్లూరు సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో రాజధాని రైతులు విశేషంగా పాల్గొని వారి సమస్యలను అదనపు కమిషనర్ వారికి విన్నవించుకున్నారు. ఏపీ సీఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అదనపు కమిషనర్ వారికి వచ్చిన సమస్యలలో అధిక శాతం అక్కడికక్కడే పరిపాలష్కార మార్గం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని అదనపు కమిషనర్ వారు సంబందిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

**గ్రీవెన్స్ డేలో వచ్చిన సమస్యలు ఇవి:**

**1. అమరావతిలో భూమి వ్యవహారాలు = 61**

**2. ప్రణాళికా విభాగం = 2**

**3. అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ = 1**

**4. డెవెలప్మెంట్ ప్రమోషన్స్ = 5**

ఈ గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.స్వర్ణమేరి, బి.సాయి శ్రీనివాస్ నాయక్, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ జి.పి.రామకృష్ణన్, డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

---*---